
# గులాబీ జెండా ఎగురవేద్దాం

- అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- మహిళా శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ బూర విజయ
- దుబ్బాకలో జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం


కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళా ఓటరును అభ్యర్థిస్తున్న మహిళా శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ బూర విజయ

దుబ్బాక టౌన్, నవంబర్ 14: అభివృద్ధి, సంక్షేమ పథకాలను కండ్లనిండా చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఓటర్లను మహిళా శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ బూర విజయ అభ్యర్థించారు. మంగళవారం దుబ్బాక పట్టణంలోని 19వ వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. 12, 15, 17, 18, 20వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి, మున్సిపల్ శాఖ ఎన్నికల ఇన్‌చార్జి గుండు భూపేశ్, పట్టణ శాఖ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ, కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత, పులిగారి కల్పన ఎల్లం, పల్లె మీనా రామస్వామిగౌడ్, బట్టు యాదమ్మ ఎల్లం, లొంక రాజవ్వలచ్చయ్య, స్వామి, బాలకృష్ణ, కనకయ్య, సీనియర్ నాయకులు వడ్లకొండ శ్రీధర్, భూంరెడ్డి, బట్టు ఎల్లం, బండి రాజు, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్నారని వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని కోరారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే దుబ్బాక అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ధర్మాజీపేట వార్డుల్లో తెలంగాణ మాల మహానాడు, తెలంగాణ దళిత గిరిజన సంఘం నాయకులు కరికె శ్రీనివాస్, ర్యాకం శ్రీరాములు, వనం రమేశ్ ప్రతి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు మద్దతు వస్తున్నదన్నారు. ప్రచారంలో నాయకులు ఎండీ ఆసీఫ్, ఆకుల దేవేందర్, రాంరెడ్డి, భూపాల్, బండిరాజు, శ్రీకాంత్, బట్టు ఎల్లం, గోనె మధు, అంకం దుబ్బయ్యా, పండు, శ్రీరాం సంగీత, భాగ్యలక్ష్మి, అనురాధ పాల్గొన్నారు.


కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత, తదితరులు


ధర్మాజీపేటలో ప్రచారం చేస్తున్న మాల మహానాడు, దళిత గిరిజన సంఘం, బీఆర్ఎస్ నేతలు

# ప్రభాకర్‌రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి

- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- పదవుల కోసమే బీజేపీ, కాంగ్రెస్ నాయకుల ఆరాటం
- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు


దుబ్బాక మండలం బల్వంతాపూర్‌లో బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

దుబ్బాక, నవంబర్ 14: నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని పార్టీ దుబ్బాక మండల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి కోరారు. మంగళవారం దుబ్బాక మండలం బల్వంతాపూర్, హసన్‌మీరాపూర్, రఘోత్తంపల్లి, చీకోడు, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుబ్బాక అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యపడుతుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ జరగని అభివృద్ధి కేసీఆర్ సర్కారు వచ్చాక పదేండ్లలో జరిగిందన్నారు. ఉప ఎన్నికల్లో దొంగ హామీలతో గెలిచిన రఘునందన్‌రావు మూడేండ్లలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ ననాయకులను ప్రజలు నమ్మవద్దన్నారు. మాయమాటలతో వచ్చే మోసగాళ్లను నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. ఇప్పటికే మూడేండ్లు అభివృద్ధిలో దుబ్బాక వెనుకడుగు వేసిందన్నారు. పని చేసే బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని కోరారు. బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, నిస్వార్థ నాయకుడు కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి దుబ్బాకను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. దవాఖానలో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతు అందించాలని కోరారు. ఈ ఎన్నికలు ఓ నిస్వార్థ నాయకుడికి ఓ మోసగాడికి మధ్య జరుగుతున్న ధర్మ యుద్ధమన్నారు. మీ విలువైన ఓటును బీఆర్ఎస్‌కు వేసి, ధర్మాన్ని గెలిపించాలని కోరారు.

### బీఆర్ఎస్ వెంటే ఉంటాం

దుబ్బాక మండలం హసన్‌మీరాపూర్, అక్బర్‌పేట–భూంపల్లి మండలం నగరం గ్రామంలో మంగళవారం ఎస్సీ కుటుంబాలు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. నగరం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి సమక్షంలో సుమారు 40 ఎస్సీ కుటుంబాలు కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలిపాయి. హసన్‌మీరాపూర్‌లో బీఆర్ఎస్ దుబ్బాక మండల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి సమక్షంలో ఎస్సీలందరూ ముక్తకంఠంతో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌రెడ్డి, నారాగౌడ్, శ్రీనివాస్, కొంగరి రాజయ్య, తౌడ శ్రీనివాస్ పాల్గొన్నారు.


హసన్‌మీరాపూర్‌లో బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్న దళితులు


రఘోత్తంపల్లిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ గెలిస్తే చీకట్లే


కొండాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 14: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఏఎంసీ మాజీ చైర్మన్ నంట బాపురెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు గుండం రాజమహేందర్ రెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు కరెంట్ కష్టాలను కళ్లారా చూశారు.. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్రామల్లో కారు చీకట్లే దర్శనమిస్తాయని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, సుధీర్, లక్ష్మారెడ్డి, సంతోష్‌రెడ్డి, కనుకరాజు, రాజిరెడ్డి, సంతోష్ గౌడ్, వివేక్, సత్తయ్య పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి


భూంపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న సీపీ శ్వేత

మిరుదొడ్డి(అక్బర్‌పేట–భూంపల్లి), నవంబర్ 14: ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేలా బాధ్యతాయుతంగా పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని సిద్దిపేట సీపీ శ్వేత అన్నారు. మంగళవారం భూంపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ సురేందర్‌రెడ్డి, ఎలక్షన్ పోలీస్ నోడల్ అధికారి ఏసీపీ చంద్రశేఖర్, దుబ్బాక సీఐ కృష్ణ, భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్‌రావుతో కలిసి క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీపీ శ్వేత మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, హింసాత్మక ఘటనలు జరుగుకుండా పోలీసు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ సురేందర్‌రెడ్డి, ఎలక్షన్ పోలీస్ నోడల్ అధికారి ఏసీపీ చంద్రశేఖర్, దుబ్బాక సీఐ కృష్ణ, భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి, ఎలక్షన్ ప్రత్యేక అధికారి భిక్షపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కోతలు షురూ



రాయపోల్ మండలం తిమ్మక్కపల్లిలో వరి కోస్తున్న హార్వెస్టర్

రాయపోల్, నవంబర్ 14: రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో వరికోతలు షురూ అయ్యాయి. పంటపొలాల్లో కోత మిషన్ల సందడి మొదలైంది. వ్యవసాయ బోర్ల కింద వేసిన వరి కోతకు రావడంతో రైతులు బిజీ అయ్యారు. ధాన్యం సేకరణకు ప్రభుత్వం దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లోని గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నారు.